ప్రజల మాట ప్రగతి బాట

# మానకొండూర్ నియోజకవర్గం


మానకొండూర్: పోచంపల్లి గ్రామంలో కారుగుర్తుకే ఓటు వేస్తామని చేతులెత్తి నినదిస్తున్న వృద్ధులు, ప్రజలు


మానకొండూర్: కొండపల్కలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

## జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన
- గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి విశేష ఆదరణ


శంకరపట్నం: గొల్లపల్లిలో డాక్టర్ రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గంట మహిపాల్, తదితరులు

మానకొండూర్, నవంబర్ 15: మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. బుధవారం నాయకులు రంగపేట, పోచంపల్లి, కెల్లేడు, మద్దకుంట, కొండపల్కల, గంగిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటి వల్ల జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ మానకొండూర్ ఎమ్మెల్యే బీఅర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు. ఆయా గ్రామాల్లో వివిధ కుల సంఘాల నాయకులు, వృద్ధులు, ప్రజలు కారుగుర్తుకే ఓటు వేస్తామని, రసమయి బాలకిషన్‌కే మా మద్దతు ఉంటుందని ముక్తకంఠంతో చెబుతున్నారు. ఆయా చోట్ల జరిగిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్‌పై మండలాధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, లలితాపూర్ సర్పంచ్ మర్రి కొండయ్య, నాయకులు గడ్డి గణేశ్, గంగవేణి మల్లేశ్‌యాదవ్, బొల్లం శ్రీనివాస్, బొంగోని రేణుక, శంకర్, అట్ల గట్టయ్య, వేల్పుల కొమురయ్య, రామాంజనేయులు, మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి**

శంకరపట్నం, నవంబర్ 15: గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని గొల్లపల్లి, తదితర గ్రామాల్లో మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపారని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. ఎమ్మెల్యే రసమయితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు తమ ఓటును కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కరపత్రాలు పంచిపెట్టారు. ఈవీఎంలలో ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉడిగె తిరుపతి, మలహల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో బీజేపీ, కాంగ్రెస్‌కు షాక్

- ఎమ్మెల్యే రసమయి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు


మానకొండూర్: లక్ష్మీపూర్‌కు చెందిన యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి


మానకొండూర్: విజయ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

మానకొండూర్, నవంబర్ 15: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు షాక్ తగిలింది. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి ఆకర్షితులైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 25 మంది యువకులు ఊటూర్ పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీశ్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్ఎండీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మానకొండూర్ మండలంలోని సదాశివపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యాళ్ల విజయ్‌రెడ్డి, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, గన్నేరువరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, పారువెల్ల సర్పంచ్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

ఎమ్మెల్యేగా రసమయిని గెలిపించండి • జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు


ముస్కానిపేటలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, నవంబర్ 15: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. కారు గుర్తుకు ఓటేసి రసమయి బాలకిషన్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మండలంలోని ముస్కానిపేట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో రైతులకు కోతలు లేని విద్యుత్తు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు మాత్రమే సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే తెలంగాణ అభివృద్ధి జరిగిందని వివరించారు. దేశంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రతిపక్షాలు చెబుతున్న మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి, నాయకులు గుర్రం తిరుపతిరెడ్డి, సావనపెల్లి అనిల్, రమేశ్‌రెడ్డి, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, హరీశ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ‘కవ్వంపల్లి మతిభ్రమించి మాట్లాడుతున్నారు’


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ రవీందర్ రెడ్డి

గన్నేరువరం, నవంబర్ 15: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కవ్వంపల్లి మతిభ్రమించి మాట్లాడుతున్నారని గన్నేరువరం మండల జడ్పీటీసీ మాడుగుల రవీందర్ మండిపడ్డారు. మండలంలోని హన్మాజిపల్లిలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ, ఎన్నికల్లో కవ్వంపల్లి ఓటమి ఖాయమని, అందుకే ఆయన దిగజారి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలు వస్తేనే కవ్వంపల్లికి ప్రజలు గుర్తుకు వస్తారని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి తాము ఓట్లు అడుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, ఆంజనేయులు, తిరుపతి రెడ్డి, మన్మోహన్ రావు, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

గన్నేరువరం, నవంబర్15: మండలంలోని గురుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన 40 మంది ముదిరాజ్ యువకులు బుధవారం తిమ్మాపూర్ క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### మద్యం తరలిస్తే కేసు

తిమ్మాపూర్, నవంబర్ 15: అక్రమంగా మద్యం తరలిస్తున్న మార్క నరేశ్, జంగిలి సంపత్ అనే వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి శివారులో మంగళవారం రాత్రి తనిఖీలు చేస్తుండగా, మార్క నరేశ్ ద్విచక్రవాహనంపై 14 మద్యం బాటిళ్లు తీసుకెళ్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. అలాగే మానకొండూర్ మండలం గంగిపల్లి శివారులో బుధవారం ఉదయం తనిఖీలు చేస్తుండగా, జంగిలి సంపత్ అనే వ్యక్తి పరిమితికి మించి 20 మద్యం బాటిళ్లు తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిపై కేసునమోదు చేశామని, అలాగే వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ చెప్పారు. ఎన్నికల నియామావళి ప్రకారం మాత్రమే మద్యం తీసుకెళ్లాలన్నారు. తనిఖీల్లో ఎస్సైలు శ్రీకాంత్, సరిత, సిబ్బంది నరేశ్, సురేశ్, కొండల్‌రెడ్డి, రజిత తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల బరిలో 10 మంది అభ్యర్థులు

మానకొండూర్, నవంబర్ 15: మానకొండూర్ నియోజకవర్గంలో మొత్తం 13 మంది అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు ఆమోదించారు. బుధవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా పట్నం శ్రీనివాస్, ఉప్పులేటి లక్ష్మణ్, ప్రభాకర్ మోరె తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మిగతా 10 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మీకిరణ్ తెలిపారు.

### సాయుధ బలగాల కవాతు

గన్నేరువరం, నవంబర్15: మండల కేంద్రంలో బుధవారం 250 మంది సాయుధ బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ ఇంద్రసేనారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ నరసింహారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ఇల్లంతకుంట, నవంబర్ 15 : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సుధాకర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని అనంతారం, పెద్దలింగాపూర్, దాచారం, అనంతగిరి, సిరికొండ గ్రామాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఆదేశాల మేరకు బీఎస్ఎఫ్ బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు ప్రశాంత వాతావరణంలో ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. ఓటర్లను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తాయని, ఎవరూ భయపడకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మసీద్ చౌక్‌లో వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్స్ మధు, లక్ష్మీనారాయణ, బాబు చందర్, క్రాంతితోపాటు బీఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.